సంగారెడ్డి మెదక్
శుక్రవారం 28 ఆగస్టు 2026 www. praja jyothi news.com పేజీలు:08



## స్థానములో కొత్త డబుల్ తారు రోడ్డు నిర్మాణం



2




# ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

మెదక్ (ప్రజా జ్యోతి)

మెదక్ జిల్లా జేపీసీ చైర్మన్ దొంత నరేందర్ మాట్లాడుతూ ఉద్యోగులకు దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు. ఉద్యోగుల పెన్షన్ పెండింగ్ బిల్లులు, నూతన పెన్షన్ విధానం రద్దు, ఉద్యోగులకు 1.5 శాతం కాంట్రిబ్యూషన్‌తో నగదు రహిత ఆరోగ్య కార్డుల సక్రమ అమలు వంటి అంశాలపై ప్రభుత్వం దృష్టి సారించిందని పేర్కొన్నారు.రివాల్వింగ్ ఆరోగ్య కార్డుల సక్రమ అమలు కోసం ఇప్పటికే పలుమార్లు సమావేశాలు నిర్వహించినట్లు తెలిపారు. మిగతా 2 లో

# అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక..
# రక్షాబంధన్

**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఆగస్టు 27:**

ప్రేమ, ఆప్యాయత, అనురాగం, ఆత్మీయతలకు ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ పండుగను అన్నాచెల్లెళ్లు ఆనందోత్సాహాలతో జరుపుకుంటారు. సోదర సోదరీమణుల మధ్య ఉన్న అనుబంధాన్ని మరింత బలోపేతం చేసే ఈ పండుగకు భారతీయ సంస్కృతిలో ఎంతో విశిష్టమైన స్థానం ఉంది. రాఖీ కట్టే చిన్న సంప్రదాయంలోనే జీవితాంతం ఒకరికొకరు అండగా నిలవాలనే ఆప్యాయత, నమ్మకం దాగి ఉంటుంది.రక్షాబంధన్ రోజున సోదరీమణులు సోదరుల చేతికి రాఖీ కట్టి, వారి ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలను కోరుకుంటారు. మిగతా 2 లో



## ప్రజలకు రాఖీపూర్ణిమ శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్

**మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ హిందూ బంధువులకు రాఖీ పున్నమి శుభాకాంక్షలు తెలిపారు.**



మెదక్ (ప్రజాజ్యోతి)

అక్క చెల్లెల్లు అన్నదమ్ములకు రాఖీ కట్టి వారి యొక్క ప్రేమను తెలిపే సందర్భమే రాఖీపూర్ణమని గుర్తు చేశారు ఈ రాఖీపూర్ణిమ రోజు అక్కాచెల్లెళ్లు అన్నతమ్ములకు రాఖీ కట్టి తినుబండారాలు తినిపిస్తారని అదేవిధంగా అన్నాతమ్ములు కూడా తమకు తోచిన విధంగా కట్నకానుకలిచ్చి అక్కాచెల్లెళ్లను సుఖసంతోషాలుగా ఉండాలని వారి ఆశీర్వాదాలు తీసుకుంటారని ప్రజలకు కలెక్టర్ గారు గుర్తు చేశారు. ఈ రాఖీపూర్ణిమ పండగను ప్రజలు సుఖసంతోషాలతో జరుపుకోవాలని అందరికీ రాఖీపూర్ణిమ శు భాకాంక్షలు తెలిపారు.

# అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక.. రక్షాబంధన్

మొదటిపేజీ తరువాయి

సోదరులు తమ సోదరీమణుల రక్షణకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని మాట ఇస్తూ కానుకలు అందజేస్తారు. చిన్ననాటి అల్లరి, ఆటపాటలు, కలిసి పెరిగిన మధుర జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ కుటుంబ సభ్యులంతా ఆనందంగా గడుపుతారు.



### రాఖీలతో సందడిగా మార్కెట్లు

పండుగ నేపథ్యంలో పట్టణంలోని మార్కెట్లు రంగురంగుల రాఖీలతో సందడిగా మారుతున్నాయి. చిన్నారులను ఆకట్టుకునే కార్టూన్ రాఖీల నుంచి ఆకర్షణీయమైన డిజైన్లు, పూసలు, ముత్యాలు, రాళ్లతో అలంకరించిన రాఖీల వరకు వివిధ రకాల నమూనాలు అందుబాటులోకి వచ్చాయి. సోదరుల అభిరుచులకు అనుగుణంగా ప్రత్యేకంగా తయారు చేసిన రాఖీలను కొనుగోలు చేసేందుకు మహిళలు, చిన్నారులు ఆసక్తి చూపుతున్నారు.

### దూరాలను చెరిపేసే అనుబంధం

ఉద్యోగాలు, విద్య, వ్యాపారాల కారణంగా అన్నాచెల్లెళ్లు వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్నప్పటికీ రక్షాబంధన్ సందర్భంగా వీలైనంత వరకు ఒకచోట చేరేందుకు ప్రయత్నిస్తారు. దూరంగా ఉన్నవారికి రాఖీలు, బహుమతులను పోస్టు, కొరియర్ ద్వారా పంపిస్తూ తమ ప్రేమను చాటుకుంటున్నారు. మరికొందరు వీడియో కాల్స్ ద్వారా రాఖీ వేడుకలను పంచుకుంటూ ఆధునికతకు అనుగుణంగా పండుగను జరుపుకుంటున్నారు.

### రాఖీ వెనుక ఉన్న సందేశం

రక్షాబంధన్ అంటే కేవలం రాఖీ కట్టడం, బహుమతులు ఇచ్చిపుచ్చుకోవడం మాత్రమే కాదు. కుటుంబ సభ్యుల మధ్య ప్రేమ, పరస్పర గౌరవం, బాధ్యత, ఆప్యాయతలను గుర్తుచేసే రోజు. కష్టసుఖాల్లో ఒకరికొకరు అండగా నిలవడం, కుటుంబ బంధాలను కాపాడుకోవడం వంటి విలువలను ఈ పండుగ గుర్తుచేస్తుంది. రాఖీ రూపంలో కట్టే దారం అన్నాచెల్లెళ్ల అనుబంధాన్ని మరింత బలపరుస్తూ 'మన బంధం ఎప్పటికీ ఇలాగే ఉండాలి' అనే మధుర సందేశాన్ని అందిస్తోంది.

# సింగిల్ పాత తారు రోడ్డు స్థానములో కొత్త డబుల్ తారు రోడ్డు నిర్మాణం



మొదటిపేజీ తరువాయి

**మునిపల్లి ఆగస్టు 27( ప్రజాజ్యోతి):**

మునిపల్లి మండల పరిధిలోని తాటిపల్లి గ్రామ చౌ రాస్తా నుండి మక్తక్యాసారం గ్రామము వరకు గతంలో ఉన్న పాత తారు రోడ్డు స్థానములో కొత్త డబుల్ తారు రోడ్డు పనుల నిర్మాణము జరుగుతుంది. గత 30 సంవత్సరాల క్రితం నిర్మించిన తారు రోడ్డు పూర్తిగా ధ్వంసం కావటంతో ఈ ప్రాంత ప్రజలు నిరంతరము ప్రయాణ సమస్యలు ఎదుర్కొన్నారు. గత 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బి ఆర్ ఎస్ ప్రభుత్వానికి రోడ్ల సమస్యలపైన సంబంధిత అధికారులకు,ప్రజాప్రతినిధులకు ప్రజలు ఎదుర్కొంటున్న రోడ్డు సమస్యలపై పిర్యాదులు చేసినప్పటికీ వాటిని పెడచెవిన పెట్టారని ,కాంగ్రెస్ ప్రభుత్వము అధికారంలోకి రాగానే మొదటగా రోడ్ల సమస్యలపైన దృష్టి కేంద్రీకరించిందని ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఆంధోల్ ఎమ్మెల్యే రాష్ట్ర మంత్రి దామోదర్ రాజ నరసింహ ,స్థానిక కాంగ్రెస్ నాయకుల ప్రత్యేక శ్రద్ధతో రోడ్లను మంజూరు చేశారని ప్రజలు ప్రజా ప్రతినిధులు చెపుతున్నారు. రోజు రోజుకు పెరుగుతున్న జనాభా,వాహనాల వినియోగం,ప్రజల కోరికమేరకు సింగిల్ రోడ్ల తోపడుతున్న ఇబ్బందులను గుర్తించి వాటి స్థానములో డబుల్ తారు రోడ్డు వేయడం సంతోషంగా ఉందని ప్రజలు అంటున్నారు.ప్రస్తుతం రోడ్డు వెడల్పు చేయటం, మొరము వేయడం జరుగుతుంది.త్వరలో కంకర వేయటం,అవసర మైన చోట్ల కల్వర్తులను నిర్మించటం తారురోడ్ పనులు పూర్తయితే మారుమూల గ్రామాలైన మక్తక్యాసారం,గార్లపల్లి,చిలపల్లి,కల్లపల్లి బేలూరు,పెద్దలోడి,పిల్లోడి గ్రామాలకు రవాణా సౌకర్యాలు సులువవుతాయని,గ్రామాలు మరింత అభివృద్ధి బాటలో ఉంటాయని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు పనులను వేగవంతం చేయాలని ప్రజలు ఎదుర్కొంటున్న ప్రయాణ సమస్యలు తీర్చాలని అధికారులకు,ప్రజాప్రతినిధులకు,కాంట్రాక్టర్లను ప్రజలు ప్రజాప్రతినిధులు కోరుతున్నారు. మంత్రి దామోదర్ రాజ నరసింహ,మండల స్థాయి జిల్లా స్థాయి,కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నారు.

---

# ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

మొదటిపేజీ తరువాయి

ఈ సమావేశాల్లో టీఎన్‌జీవో, టీజీవో, పీఆర్‌టీయూ, టీఎఫ్, టీఎస్ఎఫ్, టీఎల్‌ఆర్‌టీఎఫ్, పెన్షనర్స్ అసోసియేషన్ తదితర సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఉద్యోగుల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని, పెండింగ్‌లో ఉన్న సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.కార్యక్రమంలో ఉద్యోగ సంఘాల ప్రతినిధులు విఠల్, రాజ్ కుమార్, నాగభూషణం, పద్మారావు, కొంగటి యాదగిరి, సామ్య నాయక్, నరసింహారావు, జగదీష్ చంద్ర, శ్యాంసుందర్, సంగయ్య, ఇక్బాల్ పాషా, ఫజలుద్దీన్, లీల, శివాజీ, రాధ, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



# సోదరసోదరీమణుల అనుబంధానికి ప్రతీక రక్షాబంధన్

## - చేగుంట, చందాయిపేట ప్రజలకు మాజీ సర్పంచ్ స్వర్ణలత భాగ్యరాజ్ శుభాకాంక్షలు

**తూప్రాన్ (ప్రజాజ్యోతి) ఆగస్టు 27:**



రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకుని చేగుంట మండలంతో పాటు చందాయిపేట గ్రామ ప్రజలకు మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.రాఖీ పండుగ కుటుంబ బంధాలకు ప్రత్యేకమైన గుర్తింపునిచ్చే పర్వదినమని వారు పేర్కొన్నారు. అక్కాచెల్లెళ్లకు అన్నాతమ్ముళ్లు రాఖీ కట్టి వారి పట్ల తమకున్న ప్రేమ, ఆప్యాయతను చాటుకోవడంతో పాటు జీవితాంతం అండగా ఉంటామనే భరోసాను కల్పించే గొప్ప సంప్రదాయం రక్షాబంధన్‌లో ఉందన్నారు.భారతీయ సంస్కృతిలో తరతరాలుగా కొనసాగుతున్న ఈ పండుగ మన కుటుంబ విలువలను, మానవ సంబంధాలను మరింత బలపరుస్తుందని తెలిపారు. నేటి సమాజంలో బంధాలు, అనుబంధాల విలువను ప్రతి ఒక్కరూ గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు.రక్షాబంధన్ సందర్భంగా ప్రతి కుటుంబంలో సంతోషం, సౌభాగ్యం వెల్లివిరియాలని, అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ప్రేమాభిమానాలు ఎల్లప్పుడూ కొనసాగాలని ఆమె ఆకాంక్షించారు. చేగుంట మండల, చందాయిపేట గ్రామ ప్రజలందరికీ రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు.



# ఓటరు జాబితాలో వివరాలు సరిచూసుకోవాలి

**మెదక్ (ప్రజాజ్యోతి)**

ఓటరు జాబితాలో వివరాలు సరిచూసుకోవాలని మెదక్ ఆర్‌డీఓ రమాదేవి సూచించారు. గురువారం ఓటరు జాబితాలోని వివరాల పరిశీలన, సవరణల అంశంపై మెదక్ పట్టణంలోని 133, 134 పోలింగ్ కేంద్రాల్లో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆర్‌డీఓ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆర్‌డీఓ రమాదేవి మాట్లాడుతూ.. 18 సంవత్సరాలు నిండిన అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకునేందుకు ఫారం-6 సమర్పించాలని సూచించారు. అలాగే ఓటరు జాబితాలో పేరు, వయస్సు, చిరునామా తదితర వివరాల్లో మార్పులు ఉంటే ఫారం-8 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.ప్రజలు, బీఎల్‌ఓలు, బీఎల్‌వోలు, సంబంధిత అధికారులు ఓటరు జాబితాను పరిశీలించి అర్హులైన ప్రతి ఒక్కరూ తమ వివరాలను సరిచేసుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ లక్ష్మణ్ బాబు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పున్నమ సందర్భంగా పల్లకి సేవ

**మెదక్ (ప్రజాజ్యోతి )**



ఏడుపాయల వనదుర్గా మాత దేవస్థానం సన్నిధిలో పల్లకి సేవను నిర్వహించారు ముఖ్యంగా శ్రావణమాసము పున్నము కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని నియమనిష్ఠలతో పల్లకి సేవను ఊరేగింపుగా చేశారు. ఇట్టి కార్యక్రమానికి ఆలయ సిబ్బంది మరియు పూజారులు అన్ని ఏర్పాట్లను చేశారు పోలీస్ బందోబస్తు ఏర్పాటులో పల్లకి సేవ ఘనంగా శాంతియుతంగా పూర్తయింది.





# రక్షణకు మాట - అనుబంధానికి బాట...రాఖీ పౌర్ణమి

## - వెల్దుర్తి పీఎం శ్రీ పాఠశాలలో ఘనంగా రాఖీ వేడుకలు

## - ప్రధానోపాధ్యాయులు బి సాంబయ్య

**వెల్దుర్తి (ప్రజాజ్యోతి) ఆగస్టు 27:**

రక్షాబంధన్ సందర్భంగా పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు బి. సాంబయ్య ఆధ్వర్యంలో రాఖీ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు స్వయంగా రంగురంగుల



రాఖీలను తయారు చేసి తమ సృజనాత్మకతను చాటుకున్నారు.అనంతరం విద్యార్థినీ, విద్యార్థులు పరస్పరం రాఖీలు కట్టుకుని సోదరభావాన్ని చాటారు. రక్షాబంధన్ ప్రాధాన్యతను ఉపాధ్యాయులు వివరించారు. ఒకరికి ఒకరు అండగా నిలవడం, పరస్పరం గౌరవించుకోవడం, ఐక్యతతో ముందుకు సాగడం రక్షాబంధన్ సందేశమని తెలిపారు. దేశ సమగ్రత, శాంతి, ఐక్యతను కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సూచించారు.ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మకతతో పాటు సామాజిక బాధ్యత, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని ప్రధానోపాధ్యాయులు బి. సాంబయ్య తెలిపారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, నరసింహారెడ్డి, అమూల్య, నవనీత, సునీత, జయసుధ, విజయ్ మోహన్, రేణుక, ఖదీర్, ప్రశాంతి, రాము, రాధిక తదితరులు పాల్గొన్నారు.





# దత్తత ప్రక్రియతో బాలికకు కొత్త జీవితం


మెదక్ (ప్రజాజ్యోతి )



బాలల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మెదక్ జిల్లా కలెక్టర్ తెలిపారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సమక్షంలో హైదరాబాద్‌కు చెందిన దంపతులు బాలల సదన్‌లో 11 సంవత్సరాలుగా బాలికను దత్తత ప్రక్రియ ద్వారా తమ కుటుంబంలోకి స్వీకరించారు. 2025లో ప్రభుత్వం నిర్వహిస్తున్న పోర్టల్, మిషన్ వాత్సల్య ద్వారా దత్తత కోసం హైదరాబాద్‌కు చెందిన దంపతులు దరఖాస్తు చేసుకున్నారు. బాలల సంక్షేమానికి సంబంధించిన నిబంధనలను పాటిస్తూ, అధికారిక ప్రక్రియ ద్వారా దత్తత తీసుకోవడం ద్వారా బాలికకు సురక్షితమైన, ప్రేమతో కూడిన కుటుంబ వాతావరణాన్ని కల్పించవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. దత్తత తీసుకునే తల్లిదండ్రులు తప్పనిసరిగా ప్రభుత్వ నిబంధనలు, సంబంధిత అధికారుల మార్గదర్శకాలను పాటించాలని సూచించారు. చట్టబద్ధమైన దత్తత ప్రక్రియ ద్వారా బాలల భవిష్యత్తుకు భద్రత కల్పించడంతో పాటు వారికి కుటుంబ ప్రేమ, ఆప్యాయత, విద్య, సంరక్షణ అందించే అవకాశం కలుగుతుందని తెలిపారు. బాలలను చట్టవిరుద్ధంగా దత్తత తీసుకోవడం లేదా ఇవ్వడం చేయరాదని, దత్తతకు సంబంధించిన ఎలాంటి అనధికార మధ్యవర్తులను ఆశ్రయించవద్దని ప్రజలకు సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన విధానాల ద్వారా మాత్రమే దత్తత ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వం దత్తత తీసుకున్న బాలికల బాగోగులను ప్రతి ఆరు నెలలకు ఒకసారి పరిశీలించే విధానాన్ని అమలు చేస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా బాలికను దత్తత తీసుకున్న దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి, డీసీపీఓ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఆగస్టు 31లోగా సమస్యలు పరిష్కరించాలి
## తపస్ మెదక్ జిల్లా నాయకుల డిమాండ్

మెదక్ (ప్రజా జ్యోతి )




తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) మెదక్ జిల్లా చేగుంట మండల శాఖ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి జిడ్డి ఎల్లం, జాల సిద్ధ మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి మండల స్థాయిలో జూలై 4న, జిల్లా స్థాయిలో జూలై 14న, రాష్ట్ర స్థాయిలో ఆగస్టు 1న ఇందిరా పార్క్ వద్ద మహా ధర్నా నిర్వహించినట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేందుకు తపస్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమాలకు ప్రభుత్వం స్పందించి, ఆగస్టు 31లోగా సమస్యలను పరిష్కరించకపోతే మరో ఉద్యమానికి సిద్ధం కావాలని వారు హెచ్చరించారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ విధానాన్ని అమలు చేయాలని, జీవో 317 బాధితులకు న్యాయం చేయాలని, పెండింగ్ డీఏలు, జీపీఎఫ్ బకాయిలు, ఎలర్జీ అమలు, సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం వంటి అంశాలపై ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా నాయకులు మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం సరికాదన్నారు. ఆగస్టు 31లోగా సమస్యలకు పరిష్కారం చూపకపోతే రాష్ట్రవ్యాప్తంగా మరింత ఉధృతంగా ఉద్యమాలు చేపడతామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో తపస్ నాయకులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## రాఖీ అన్నాచెల్లెళ్ల బంధానికి గుర్తు

మెదక్ (ప్రజాజ్యోతి )



రాఖీ అనేది కేవలం అన్నాచెల్లెళ్ల బంధానికి గుర్తు మాత్రమే కాదని, ఆప్యాయత, విశ్వాసం, పరస్పర సహకారానికి ప్రతీక అని మెదక్ మున్సిపల్ చైర్‌పర్సన్ రాధిక భూపతి రాజు తెలిపారు. గురువారం మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు రాఖీ కట్టడం ఎంతో సంతోషంగా ఉందని ఆమె పేర్కొన్నారు. మెదక్ మున్సిపల్ కార్యాలయంలో మైనంపల్లి రోహిత్ రావుకు రాఖీ కట్టిన సందర్భంగా ఆమె మాట్లాడారు. ప్రజల కోసం నిరంతరం పనిచేస్తూ, యువతకు అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే రోహిత్ రావు సేవలను ఆమె అభినందించారు. ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావించి పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. మైనంపల్లి రోహిత్ రావు నాయకత్వంలో మెదక్ నియోజకవర్గం మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాఖీ పండుగ సందర్భంగా సోదరసోదరీమణుల మధ్య ప్రేమ, ఆప్యాయతలు మరింత బలపడాలని ఆకాంక్షించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అందరూ సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మహిళా కౌన్సిలర్లు రాగి వనజ భుజరంపేట్ అరుణ చదల సంధ్య పల్లె రాని రాజ్యమ్మ పుట్టల లలిత నస్రిన్ అనూష మున్సిపల్ అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ లిస్టుపై గ్రామసభల్లో బహిరంగ పరిశీలన

### - వెల్దుర్తి మండలంలో ఎస్ఐఆర్ సభలు - .ప్రజలకు కీలక సూచనలు





వెల్దుర్తి (ప్రజాజ్యోతి) ఆగస్టు 27:

ఎన్నికల సంఘం, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వెల్దుర్తి మండలంలోని అన్ని గ్రామపంచాయతీ కార్యాలయాల పరిధిలో తహసిల్దార్ మరియు ఆర్ఐ ఆధ్వర్యంలో ఎస్ఐఆర్‌పై గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐఆర్ సర్వే ఆధారంగా ఓటరు జాబితాలో ఉన్న మరణించిన వారు, వివాహం అనంతరం గ్రామంలో లేని వారు, ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారి వివరాలను గ్రామ సభల్లో చదివి ప్రజలకు వినిపించారు. అలాగే కుటుంబ సభ్యుల మ్యాపింగ్ పూర్తికాని ఓటర్లకు జాబితాలో వివరాలు సరిచేసుకునేందుకు నోటీసులు జారీ చేశారు. ప్రతి ఒక్కరూ తమ పేర్లు ఓటరు జాబితాలో పరిశీలించుకుని, ఏవైనా అభ్యంతరాలు లేదా తప్పులు ఉంటే తహసీల్దార్ కార్యాలయానికి తెలియజేయాలని అధికారులు సూచించారు. ఈ గ్రామ సభల్లో తహసీల్దార్ విజయలక్ష్మి, ఆర్ఐ నర్సింగ్ యాదవ్, జీపీఓలు, పంచాయతీ కార్యదర్శులు, బీఎల్ఓలు, గ్రామ సర్పంచులు, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి కుటుంబానికి స్మార్ట్ రేషన్ కార్డు

**రాయికోడ్ ఆగస్టు 27 (ప్రజా జ్యోతి):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 1.05 కోట్ల కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మండలంలోని హుల్గేరా గ్రామంలో లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు.మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశాల మేరకు నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంజయ్య,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు.కొత్త రేషన్ కార్డులతో అర్హులైన పేద కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు మరింత సులభంగా అందనున్నాయని నాయకులు తెలిపారు.కార్యక్రమంలో మాజీ డీసీఎంస్ చైర్మన్ సిద్దన్న పటేల్,బస్వరాజ్ పటేల్,మండల అధ్యక్షుడు బాలాజీ నర్సింలు, ఎమ్మార్వో ఆశాజ్యోతి,ఎంపీడీఓ షరీఫ్,స్థానిక సర్పంచ్ నర్సింలు యాదవ్, పలువురు సర్పంచులు,నాయకులు సతీష్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# సంగారెడ్డి జిల్లా టీజీఈజేఏసీ ధర్నాకు బయలుదేరిన టీఎస్‌యూటీఎఫ్ నాయకులు

**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఆగస్టు 27:**

సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట టీజీఈజేఏసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధర్నా కార్యక్రమానికి టీఎస్‌యూటీఎఫ్ జిల్లా, మండల నాయకులు గురువారం నారాయణఖేడ్ నుంచి పెద్ద ఎత్తున బయలుదేరారు. ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని నాయకులు పేర్కొన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ధర్నాకు సంఘీభావంగా నాయకులు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు అశోక్, జిల్లా ఉపాధ్యక్షులు కాశీనాథ్, జిల్లా కార్యదర్శులు హరిసింగ్, నరేష్, మండల అధ్యక్షులు ఏసుదాస్, మండల ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ నాయక్, మండల కార్యవర్గ సభ్యులు, డివిజన్ బాధ్యులు పాల్గొన్నారు.




# సంగారెడ్డి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం ఐఐటీ హైదరాబాద్ వద్ద లారీ ఢీకొని రిటైర్డ్ బ్యాంక్ ఉద్యోగి దుర్మరణం

**సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి :**



సంగారెడ్డి జిల్లా కంది మండలంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఐఐటీ హైదరాబాద్ ఎదురుగా వేగంగా వచ్చిన ఒక లారీ, ద్విచక్రవాహనాన్ని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్‌పై వెళ్తున్న వ్యక్తి తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు.సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతుడిని పటాన్‌చెరుకు చెందిన సత్యనారాయణ గౌడ్‌గా పోలీసులు గుర్తించారు. ఆయన గతంలో సదాశివపేటలోని ఒక బ్యాంకులో ఉద్యోగం చేసి రిటైర్ అయినట్లు తెలుస్తోంది. ప్రమాదానికి గల పూర్తి కారణాలు తెలియాల్సి ఉందని, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.





# పెండింగ్‌లో ఉన్న ఆరు డీఏలు వెంటనే చెల్లించాలి







**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఆగస్టు 27:**

ఉద్యోగులు, ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న ఆరు డీఏలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ నారాయణఖేడ్ డివిజన్ అధ్యక్షుడు ఈశ్వర్, ప్రధాన కార్యదర్శి రాజు పటేల్ డిమాండ్ చేశారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ఎదుట టీజేఈజేఏసీ ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించారు. అదే సమయంలో కలెక్టర్ నారాయణఖేడ్‌కు వస్తున్న నేపథ్యంలో ఉద్యోగ సంఘాల నాయకులు ఇక్కడ కూడా నిరసన చేపట్టి, సమస్యల పరిష్కారానికి వినతిపత్రం ఇవ్వాలని నిర్ణయించి, నారాయణఖేడ్ సబ్‌డివిజన్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ప్రభుత్వం ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంతో పాటు పెండింగ్‌లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ముఖ్యంగా ఉద్యోగులు, ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న ఆరు డీఏలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానం ఓపీఎస్ ను అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయీస్ సర్వీస్ అసోసియేషన్ ట్రెస్మా బాధ్యులు, ఉద్యోగ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఓట్లు తొలగిపోకుండా చూడాలి

**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఆగస్టు 27:**


డ్రాఫ్ట్ ఓటర్ జాబితాలో పేర్లు లేని వారికి జారీ చేస్తున్న నోటీసులపై ప్రజలకు స్పష్టమైన అవగాహన కల్పించి, అర్హులైన ఏ ఒక్కరి ఓటు తొలగిపోకుండా చర్యలు తీసు కోవాలని నారాయణఖేడ్ మున్సిపల్ కోఆప్షన్ సభ్యురాలు అఫ్రీన్ మొహీత్ కోరారు. గురువారం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ నారాయణఖేడ్ పర్యటనకు వచ్చిన సందర్భంగా పురపాలక సంఘం కార్యాలయంలో ఆయనను కలిసి నివాస ధ్రువీకరణ పత్రాల విషయంలో స్పష్టత ఇవ్వడంతో పాటు అర్హులైన ఓటర్ల పేర్లు జాబితా నుంచి తొలగిపోకుండా చూడాలని కోరారు. ఈ సందర్భంగా అఫ్రీన్ మొహీత్ మాట్లాడుతూ.. డ్రాఫ్ట్ ఓటర్ జాబితాలో పేర్లు లేని వారికి అధికారులు నోటీసులు అందజేస్తున్నారని తెలిపారు. అయితే నోటీసుల్లో పేర్కొన్న 12 రకాల పత్రాల్లో ముఖ్యంగా నివాస ధ్రువీకరణ పత్రాల విషయంలో ప్రజలు అయోమయానికి గురవుతున్నారని పేర్కొన్నారు. దీంతో చాలామంది నివాస ధ్రువీకరణ పత్రాల కోసం దరఖాస్తు చేసుకుంటున్నారని తెలిపారు. ఈ అంశంపై ప్రభుత్వం తరఫున స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వాలని కోరారు.అలాగే దరఖాస్తు చేసుకున్న వారికి కుల ధ్రువీకరణ పత్రాలు తదితర అవసరమైన పత్రాలను త్వరితగతిన జారీ చేసేలా రెవెన్యూ అధికారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. డ్రాఫ్ట్ ఓటర్ జాబితా, నోటీసులు, సమర్పించాల్సిన పత్రాలపై ప్రజలకు స్పష్టమైన అవగాహన కల్పించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని కోరారు. అర్హత ఉన్న ఏ ఒక్క ఓటరు పేరు కూడా జాబితా నుంచి తొలగిపోకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# రావి ఆకుపై అన్నాచెల్లెళ్ల అనుబంధం

## - ఆకట్టుకుంటున్న రాఖీ ప్రత్యేక ఆకుకళ








**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఆగస్టు 27:** రాఖీ పౌర్ణమి సందర్భంగా అన్నాచెల్లెళ్ల మధ్య ఉన్న పవిత్రమైన ప్రేమానుబంధాన్ని ప్రతిబింబించేలా నారాయణఖేడ్‌కు చెందిన ఆకుకళాకారుడు శివకుమార్ వినూత్నమైన రావి ఆకు కటింగ్ కళాకృతిని రూపొందించారు.రావి ఆకును ఎంతో నైపుణ్యంతో చేతితో కట్ చేస్తూ అన్నాచెల్లెళ్ల అనుబంధాన్ని అందంగా ఆవిష్కరించారు. ఆకుపై అన్నయ్య, చెల్లెలి చిత్రాలతో పాటు 'రాఖీ శుభాకాంక్షలు' అనే అక్షరాలను సైతం కళాత్మకంగా మలిచారు. సహజమైన రావి ఆకుపై ఇంత సున్నితంగా అన్నాచెల్లెళ్ల పవిత్ర బంధాన్ని ప్రతిబింబించేలా కళను ఆవిష్కరించడం పలువురిని ఆకట్టుకుంటోంది. రాఖీ పండుగ సందర్భంగా ప్రేమ, ఆత్మీయతకు ప్రతీకగా నిలిచే ఈ ప్రత్యేక ఆకుకళాకృతి అందరినీ ఆకట్టుకుంటోంది.ఈ సందర్భంగా ఆకుకళాకారుడు శివకుమార్ మాట్లాడుతూ.. 'అన్నాచెల్లెళ్ల అనుబంధం ఎప్పటికీ ప్రత్యేకమే. ఆ పవిత్రమైన బంధాన్ని ప్రకృతి ప్రసాదించిన రావి ఆకుపై కళారూపంలో చూపించాలనే ఆలోచనతో ఈ ప్రత్యేక ఆకుకళాకృతిని రూపొందించాను అని తెలిపారు.

# నారాయణఖేడ్ మున్సిపాలిటీలో మెప్మా కార్యక్రమాలపై సమీక్ష

**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఆగస్టు 27:** నారాయణఖేడ్ మున్సిపాలిటీ మెప్మా విభాగాన్ని సంగారెడ్డి జిల్లా మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎం.ఏ. అలీమ్, మెప్మా డీఎంసీ మల్లేశ్వరీ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా మెప్మా టీఎంసీ బి. అనిత, ఆర్పీలతో కలిసి స్ట్రీట్ వెండర్స్ కార్యక్రమం, బ్యాంకు లింకేజీ, మహిళా సంఘాల కార్యకలాపాలపై సమీక్ష నిర్వహించారు.మెప్మా ద్వారా మహిళా సంఘాలు, పట్టణ పేదల ఆర్థిక అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాల పురోగతిని అధికారులు అడిగి తెలుసుకున్నారు. బ్యాంకు రుణాల మంజూరు, మహిళా సంఘాల గ్రూపుల పనితీరు, వీధి వ్యాపారులకు అందుతున్న







సహాయంపై వివరాలను పరిశీలించారు. మెప్మా కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేసి పట్టణంలోని మహిళా సంఘాలు, వీధి వ్యాపారులు, పట్టణ పేదలకు మరింత ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అనంతరం ఆక్సిజన్ పార్క్‌లోని బృందావన్ క్యాంటీన్‌ను సందర్శించి, క్యాంటీన్ నిర్వహణతో పాటు మహిళా సంఘాల ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యకలాపాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ మున్సిపల్ చైర్మన్ నాగేష్ కుమార్ షెట్కార్, మున్సిపల్ కమిషనర్ వస్పరి ప్రశాంతి, మెప్మా ఆర్పీలు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# యువత అన్ని రంగాల్లో రాణించాలి

# డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

## - శ్యామ్ అగ్రికల్చర్ ల్యాండ్స్ & ప్రాపర్టీస్

## డాక్యుమెంట్ రైటర్స్ కార్యాలయం ప్రారంభం



**కొండాపూర్ ప్రజా జ్యోతి** యువత కేవలం ప్రభుత్వ ఉద్యోగాలపైనే ఆధారపడకుండా, అన్ని రంగాల్లో అవకాశాలను అందిపుచ్చుకొని ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందాలని తెలంగాణ రాష్ట్ర మాజీ అడిషనల్ డీజీపీ, బీఆర్ఎస్ నేత డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు.కొండాపూర్‌లో శ్యామ్ అగ్రికల్చర్ ల్యాండ్స్ & ప్రాపర్టీస్ డాక్యుమెంట్ రైటర్స్ కార్యాలయాన్ని డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో యువత తమలోని ప్రతిభను గుర్తించి వివిధ రంగాల్లో రాణించేందుకు కృషి చేయాలని సూచించారు.ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం గొప్ప విషయమే అయినప్పటికీ, ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఉద్యోగం లభించడం సాధ్యం కాదని, అందువల్ల యువత వ్యాపారం, వ్యవసాయం, రియల్ ఎస్టేట్, సాంకేతిక రంగాలు, స్వయం ఉపాధి తదితర రంగాల్లో అవకాశాలను అన్వేషించాలని అన్నారు. కష్టపడి పనిచేస్తూ నూతన ఆలోచనలతో ముందుకు సాగితే యువత తమ భవిష్యత్తును తామే నిర్మించుకోగలరని పేర్కొన్నారు.కొత్తగా ప్రారంభమైన డాక్యుమెంట్ రైటర్స్ కార్యాలయం ప్రజలకు భూములు, ఆస్తులకు సంబంధించిన డాక్యుమెంటేషన్ సేవ లను అందించడంలో నమ్మకంగా పనిచేయాలని ఆకాంక్షించారు. ప్రజలకు పారదర్శకమైన సేవలు అందిస్తూ మంచి పేరు తెచ్చుకోవాలని నిర్వా హకులకు సూచించారు.కార్యాలయ ప్రారంభోత్స వానికి స్థానిక నాయకులు, ప్రజలు, వ్యాపారవేత్తలు, డాక్యుమెంట్ రైటర్స్ తదితరులు హాజరై నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కార్యాలయ నిర్వాహకులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను ఘనంగా సత్కరించారు.

# ఇండియన్ పెట్రోల్ బంక్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవరెడ్డి

**కల్హేర్. 27.ఆగస్టు. ప్రజా జ్యోతి.**

సంగారెడ్డి జల్లా జాతీయ రహదారి161 చౌట కూర్ ప్రాంతంలో పిట్లం వాస్తవ్యులు కమ్మరి ఓం ప్రకాష్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఇండియన్ పెట్రోల్ బంక్‌ను నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ, ప్రాంత ప్రజలకు పెట్రోల్ బంక్ అందుబాటులోకి రావడం వల్ల వాహనదారులకు మరింత సౌకర్యం కలుగుతుందని తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కల్హేర్ మండల కాంగ్రెస్ నాయకులు మల్లారెడ్డి తుకారాం, నరసింహారెడ్డి (సీడీసీ మాజీ చైర్మన్), వీరిశెట్టి (పీఏసీఎస్ మాజీ చైర్మన్) తదితరులు పాల్గొన్నారు. స్థానిక ప్రజలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కార్యక్రమానికి హాజరయ్యారు.





# ప్రతి ఒక్కరూ ఇంటింటికి మొక్కలు నాటాలి

**- బిఅల్లాపూర్ గ్రామ సర్పంచ్ నారాయణ.**

**మునిపల్లి ఆగస్టు 27 (ప్రజాజ్యోతి):**

ప్రతి ఒక్కరూ ఇంటింటికి మొక్కలు నాటాలని అల్లాపూర్ గ్రామ సర్పంచ్ నారాయణఈఅన్నారు. అలాగే ప్రతి వీధిలో మొక్కలు నాటాలనే ప్రధాన ఉద్దేశంతో,ఆరు రకాల మొక్కలనుతేవటం జరిగిందని అన్నారు.సపోట, సీతా ఫలం, లక్ష్మణ పాలం, రామపాలం,కొబ్బరి,జామ,ఉసిరి,నిమ్మ,దానిమ్మ,అల్లనేరేడు,అవఖడ్,వేప, మేడి,తదితర మొక్కలు నాటడం జరుగుతుందని తెలిపారు.అలాగే కొన్ని మొక్కలను స్వంత ఖర్చులతో తేవటం జరిగిందన్నారు.అలాగే గతంలో కూడా సర్పంచిగా ఉన్నప్పుడు గ్రామాభివృద్ధి కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టి రెండోసారి ప్రజల అభిమానాన్ని,విశ్వాసాన్ని కూడగట్టుకొని సర్పంచిగా ఎన్నికవ్వటం జరిగిందని గ్రామ ప్రజలు తెలిపారు.ఇలాంటి గ్రామాభివృద్ధి కార్య క్రమాలు చేపట్టి గ్రామాన్ని ఆదర్శగ్రామంగా తీర్చి గ్రామాభివృద్ధి చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.



# పీఆర్‌టీయూ టీఎస్ ఖేడ్ రూరల్ మండల శాఖ నూతన కార్యవర్గం ఎన్నిక





**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఆగస్టు 27:**

పీఆర్‌టీయూ టీఎస్ నారాయణఖేడ్ రూరల్ మండల శాఖ నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా కే. శివరాం, ప్రధాన కార్యదర్శిగా రాజు, అసోసియేట్ అధ్యక్షులుగా డి. నర్సింలు, కే. బాబురావు, కే. విజయ్ కుమార్, ఉపాధ్యక్షులుగా ఆర్. గోపాల్, బి. శంకర్, ఎం.డి. మూఫీ, అశోక్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మహిళా విభాగం అసోసియేట్ అధ్యక్షులుగా టి. లక్ష్మి, బి.ఎన్. సునీత, మహిళా ఉపాధ్యక్షులుగా ఎన్. నితీషా, ఎస్. పూజలను నియమించారు. కార్యదర్శులుగా కే. మచ్చేందర్, డి. రాఘవేందర్, దన్ సింగ్, మహిళా కార్యదర్శులుగా మానస, వినీషా, జి. అరుణ, పి. విజయలక్ష్మిలను ఎన్నుకున్నారు.నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం పనిచేస్తూ పీఆర్‌టీయూ టీఎస్ సంఘాన్ని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు.



# సమాజాభివృద్ధిలో జర్నలిస్టుల పాత్ర కీలకం



**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఆగస్టు 27:**

సమాజ అభివృద్ధిలో జర్నలిస్టుల పాత్ర కీలకమని టీయూడబ్ల్యూజేహెచ్-143 యూనియన్ ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. గురువారం నారాయణఖేడ్ పట్టణంలోని కార్తికేయ రెస్టారెంట్‌లో టీయూడబ్ల్యూజేహెచ్-143 సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలకు, ప్రభుత్వానికి జర్నలిస్టులు వారధిగా పనిచేస్తున్నారని, వారి బతుకులు కత్తిమీద సాములాంటివని అన్నారు. ప్రజల సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేయడంలో జర్నలిస్టుల పాత్ర అమోఘమని పేర్కొన్నారు. రైతులు, విద్యార్థులు, నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు ప్రజా సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలను వెలుగులోకి తీసుకురావడంలో జర్నలిస్టులు కీలకంగా పనిచేస్తున్నారని తెలిపారు. జర్నలిజాన్ని ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభంగా పేర్కొంటారని, ప్రజలకు సరైన సమాచారాన్ని అందించడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడంలో జర్నలిస్టులు ముఖ్యపాత్ర పోషిస్తున్నారని చెప్పారు. ప్రస్తుతం జర్నలిస్టులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని, వాటి పరిష్కారానికి టీయూడబ్ల్యూజేహెచ్-143 ఎల్లప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు.నారాయణఖేడ్‌లో



జర్నలిస్టుల ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన బిల్లుల సమస్యను ఎంపీ, ఎమ్మెల్యేల దృష్టికి తీసుకెళ్లి త్వరలో పరిష్కారమయ్యేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి గౌడ్, టీయూడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ సభ్యులు శ్రీధర్ గౌడ్, పరుశురామ్, రాము, జిల్లా నాయకులు, నారాయణఖేడ్ అధ్యక్షులు అమృత్, ఉపాధ్యక్షులు పరమేష్, ప్రధాన కార్యదర్శి మధుసూదన్ రెడ్డి, సంఘం బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బందులు లేకుండా భూ రీసర్వే చేపట్టాలి

## - కలెక్టర్ ప్రతీక్ జైన్

**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఆగస్టు 27:**

రైతులు, భూ యజమానులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భూ రీసర్వే ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. నాగలిగిద్ద మండలం కరస్‌గుత్తి గ్రామంలో గురువారం కొనసాగుతున్న భూ రీసర్వే పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రీసర్వే పురోగతి, భూముల వివరాల నమోదు, రికార్డుల నిర్వహణపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.సర్వే సందర్భంగా వచ్చే అభ్యంతరాలను పరిశీలించి ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, భూముల వివరాలను పక్కాగా నమోదు చేసి రికార్డులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. రీసర్వే ప్రక్రియపై గ్రామస్థులకు అవగాహన కల్పిస్తూ, సాంకేతికతను వినియోగించి ఖచ్చితమైన వివరాలను నమోదు చేయాలని తెలిపారు.నిర్ణీత సమయంలో సర్వే పనులు పూర్తయ్యేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని, భూ సమస్యల పరిష్కారానికి రీసర్వే దోహదపడేలా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి, నాగలిగిద్ద తహసీల్దార్ సంగ్రాం రెడ్డి, మండల విద్యాధికారి మన్మథ కిషోర్, ఎంపీడీవో మహేశ్వర రావు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# భూ రీ-సర్వే పనులను పకడ్బందీగా పూర్తి చేయాలి

## - కలెక్టర్ ప్రతీక్ జైన్



**మానూర్, ప్రజాజ్యోతి ఆగస్టు 27:**

భూ రీ-సర్వే పనులను ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా, పారదర్శకంగా, నిబంధనల ప్రకారం పూర్తి చేయాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. గురువారం మానూర్ మండల పరిధిలోని గట్ లింగంపల్లి గ్రామంలో కొనసాగుతున్న భూ రీ-సర్వే పనులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గ్రామంలో చేపడుతున్న భూముల కొలతలు, హద్దుల నిర్ధారణ, భూ వివరాల నమోదు తదితర ప్రక్రియలను పరిశీలించి, అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. భూ యజమానులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. రీ-సర్వే ప్రక్రియలో పారదర్శకత పాటిస్తూ, నిబంధనల మేరకు పనులను సజావుగా పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామంలో భూ రీ-సర్వే ప్రక్రియను సజావుగా పూర్తి చేసేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి, డిప్యూటీ కలెక్టర్ ప్రతిభ శేఖర్, సర్వే ల్యాండ్ ఏడీ, మానూర్ తహసీల్దార్ విష్ణు సాగర్, ఆర్ఐ శంకర్ రెడ్డి, సర్వేయర్ సుమలత, జూనియర్ అసిస్టెంట్ ఖాజా మొయినుద్దీన్, ఉప సర్పంచ్ ప్రతిభ అనిల్‌తో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అలంకారప్రాయంగా మారిన హైమాస్ట్ లైట్లు



**కల్హేర్, ఆగస్టు 27 (ప్రజాజ్యోతి):**

సంగారెడ్డి జిల్లాలోని కల్హేర్ మండల కేంద్రంలో ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లు ప్రస్తుతం నిరుపయోగంగా మారాయి. స్థానిక పార్లమెంట్ సభ్యుడు, శాసనసభ్యుల ప్రోత్సాహంతో ఏర్పాటు చేసిన సుమారు ఆరు హైమాస్ట్ లైట్లు గత కొన్ని నెలలుగా పనిచేయకపోవడంతో ప్రధాన కూడళ్లు, రహదారులు చీకటిలోనే ఉంటున్నాయి. రాత్రి వేళల్లో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రజలకు వెలుగులు అందించాల్సిన హైమాస్ట్ లైట్లు వెలగకపోవడంతో ప్రస్తుతం అలంకారప్రాయంగా నిలిచిపోయాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సంబంధిత అధికారులు వెంటనే స్పందించి పనిచేయని హైమాస్ట్ లైట్లను మరమ్మతు చేసి, మండల కేంద్రంలోని ప్రధాన ప్రాంతాల్లో వెలుగులు అందేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.